## నేడు పల్స్ పోలియో

**కూకట్‌పల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** రెండు చుక్కలు నిండు ప్రాణాన్ని నిలబెడతాయని, చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని మూసాపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య పేర్కొన్నారు. మూసాపేట పీహెచ్‌సీ పరిధిలో పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులకు తప్పకుండా చుక్కల మందు వేయించాలని ఆమె సూచించారు.

**ఓల్డుబోయినపల్లిలో..**

**ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** ఓల్డుబోయినపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో 6 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు హెల్త్ సెంటర్ వైద్యులు తెలిపారు. అర్బన్ హెల్త్ సెంటర్ హస్మత్‌పేట, అంజయ్యనగర్ బస్తీ దవాఖానా, మోడల్ మార్కెట్, సలామ్ రెసిడెన్సీ అబ్రార్‌నగర్, బడే మజీద్ అంగన్ వాడీ సెంటర్, రమ్యా ఆసుపత్రితో పాటు డివిజన్ పరిధిలో ఉన్న అన్ని అంగన్ వాడీ కేంద్రాలలో పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని వారు పేర్కొన్నారు. 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోలీయో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

## మెనోపాజ్‌పై అవగాహన అవసరం


మెనోపాజ్ వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** మెనోపాజ్‌పై మహిళలకు అవగాహన శిబిరం నిర్వహించడం అభినందనీయమని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. ఈ మేరకు రాందేవ్ రావు హాస్పిటల్‌లో శనివారం బెనిఫిట్స్ సంస్థ సీఎస్ఆర్ కింద నిర్వహించిన మెనోపాజ్ అవగాహన శిబిరం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. మెనోపాజ్ దశలో మహిళల్లో కలిగే శారీరక, మానసిక మార్పుల గురించి వైద్యులు అవగాహన కల్పించడం మంచిదన్నారు. ఈ సమయంలో ఎదురయ్యే మార్పులను అవగతం చేసుకుంటూ అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. వైద్య శిబిరంలో గైనకాలజీ, మమోగ్రామ్ పరీక్షలు చేశారు. జీవన శైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈవో డా.యోబు, డైరెక్టర్ కరుణాకర్, డా.ఛాయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాల్సిన అవసరం ఉందని కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. ఈ మేరకు శనివారం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. వాలీబాల్, షాట్‌పుట్ పోటీల్లో పాల్గొన్న క్రీడా కారులను కలిసి అభినందించారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా నచ్చిన క్రీడలను ఎంచుకొని ఆడటం సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ గల వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 35, బెండకాయ 40, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 50, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 25, బీన్స్ 55, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 30, క్యాప్సికం 60, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింత పండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.50, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## ఏఐసీసీ ప్రతినిధి అంజలిని కలిసిన బండి రమేష్


అంజలికి పుష్పగుచ్ఛం ఇస్తున్న బండి రమేష్

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షుల నియామకం కోసం ఏఐసీసీ నుంచి అబ్జర్వర్‌గా అంజలి శనివారం మేడ్చల్ జిల్లాకు వచ్చారు. ఈ మేరకు ఆమెను కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. అనంతరం పార్టీ కోసం పనిచేస్తున్న నాయకుల పనితీరు, అభిప్రాయం ఏంటని ఆమె అడిగి తెలుసుకున్నారు.


భజన సప్తహాకు హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వర్‌రావు

## భజనలు, హరికథలపై అవగాహన కల్పించాలి

**కూకట్‌పల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** భజన సప్తహా కార్యక్రమంతో ప్రజల్లో ఆధ్యాత్మికత పెరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మూసాపేటలోని పాండురంగ విఠలస్వామిని వారు దర్శించుకున్నారు. పాండురంగ భజన మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భజన సప్తహా కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ భజన మండలి సంస్థల ప్రతినిధులు, హరిదాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాట్లాడుతూ.. ప్రజలలో భక్తి భావం పెంపొందించే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని భజనమండలి నిర్వహకులను అభినందించారు. భావితరాలకు భజనలు, హరికథలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వాటికోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి నిర్వాహకులు సూర్యనారాయణ, కాశీనాథ సూర్యకర్, కేబుల్ శ్రీనివాస్, సప్పిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నాలా విస్తరణ పనుల పరిశీలన

**మియాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** ఎస్ఎన్‌డీపీ ఫేజ్ 2లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79.58 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న నాలా విస్తరణ పనులతో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు అలుగు నుంచి గంగారం చెరువు వరకు నాలా విస్తరణ పనులు, బాక్స్ డ్రెయిన్, బెడ్, సైడ్ వాల్ పనులను శనివారం ఎస్ఎన్‌డీపీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సీనియర్ నాయకుడు రఘునాథరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో ఎన్నో ఏళ్ల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాలాల విస్తరణ పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ధీరజ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరు ఘనం.. సమస్యలు అనేకం!

### క్రీడాకారులకు శ్రీరామ రక్షగా చందానగర్ పీజేఆర్ స్టేడియం

- ఎంతోమందిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన వైనం
- ప్రస్తుతం సమస్యలతో ఇబ్బందులు పడుతున్న క్రీడాకారులు, వాకర్స్
- ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు


పనిచేయని సీసీ కెమెరాలు


చందానగర్ పీజేఆర్ స్టేడియం

**చందానగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** చందానగర్ పీజేఆర్ స్టేడియం నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ రక్షగా నిలిచింది. ఈ స్టేడియంలో శిక్షణ పొందిన వందల మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు చక్కటి వేదికైంది. నిత్యం జనసందోహంతో కళకళలాడుతుంది. క్రీడాకారులు, వాకర్స్ ఉదయం, సాయంత్రం వేళల్లో 1400 మంది వరకు వస్తున్నారు. ఈ స్టేడియంలో 13 రకాల క్రీడలకు చక్కటి క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి. జీహెచ్ఎంసీలో ఉన్న అన్ని స్టేడియాల్లో చందానగర్ పీజేఆర్ స్టేడియం నుంచే ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం వస్తుంది. అయితే మరికొన్ని క్రీడా ప్రాంగణాల విస్తరణకు కావాల్సిన స్థలం, అవకాశాలు ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాపతినిధులు పట్టించుకోవడం లేదు. మరోవైపు అనేక సమస్యలతో క్రీడాకారులు ఆటలను కొనసాగిస్తున్నారు. సమస్యలు ప్రభావం చూపడంతో రాణించలేకపోతున్నామని పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పనిచేయని సీసీ కెమెరాలు..**

స్టేడియంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో 2019లో 45 సీసీ కెమెరాలను కొనుగోలు చేసి స్టేడియంలోని వివిధ క్రీడా మైదానాల్లో ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాల వరకు బాగానే పనిచేశాయి. ఆ తర్వాత పనిచేయడం లేదు. కొన్ని కెమెరాలు కిందపడి ధ్వంసమయ్యాయి. మరికొన్నింటికి వైర్లు తెగి పడ్డాయి. కెమెరాలకు మరమ్మతులు చేయాలని అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకొవడం లేదని పలువురు చెబుతున్నారు.

**దొంగల బెడద..**

పీజేఆర్ స్టేడియంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. క్రీడాకారులు తమ వస్తువులను పక్కన పెట్టి ఆటలో నిమగ్నమైన సమయంలో దొంగలు అదను చూసి వాటిని కొట్టేస్తున్నారు. ఆట వస్తువులను సైతం దొంగిలిస్తున్నారు. ఇంటి నుంచి క్రీడాకారులు, వాకర్స్ సైకిళ్లపై స్టేడియం వరకు వస్తున్నారు. వాటిని క్రీడా ప్రాంగణాల ముందు నిలిపి ఆటల కోసం, వాకింగ్ కోసం వెళ్లిన అనంతరం దొంగలు దొంగిలిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదులు సైతం అందుతున్నాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని వాకర్స్ క్రీడాకారులు అంటున్నారు.

**ఎగుడుదిగుడుగా వాకింగ్ ట్రాక్..**

స్టేడియంలో వాకింగ్ చేసుకునేందుకు కొంత వరకు వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు.క్రికెట్ పిచ్ నుంచి లాంగ్ టెన్నిస్ మైదానం వరకు వాకింగ్ ట్రాక్ లేదు. స్టేడియం ప్రహరీని అనుకుని చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ చేయడం లేదు. ఉన్న వాకింగ్ ట్రాక్ సైతం ఎగుడుదిగుడుగా ఉండడంతో అదుపుతప్పి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు.

**వేధిస్తున్న కోచ్‌లు, సెక్యూరిటీ గార్డుల కొరత..**

స్టేడియంలో 13 రకాల క్రీడలు అందుబాటులో ఉన్నాయి. అయితే అందరూ తాత్కాలికంగా నియమించుకున్న కోచ్‌లే. వారికి తక్కువ పారితోషికం ఉండడంతో వారు కూడా సరిగా పనిచేయడం లేదని పలువురు అంటున్నారు. అన్ని క్రీడలకు శాశ్వత ప్రతిపాదికన కోచ్‌లను నియమించాలని క్రీడాకారులు కోరుతున్నారు. విలువైన క్రీడా సామగ్రిని కాపాడేందుకు సెక్యూరిటీ గార్డుల ఆవశ్యకత ఎంతో ఉంది. గతంలో 8 మంది రాత్రి, పగలు సెక్యూరిటీ ఉండేవారు. ప్రస్తుతం రాత్రి ఒకరు, పగలు ఇద్దరు మాత్రమే ఉన్నారు. దీంతో స్టేడియంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. మరోవైపు పారిశుధ్య సమస్య సైతం అధికంగానే ఉంది.

# సమస్యల పరిష్కారానికి సహకరిస్తా

- కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి


అంబేద్కర్ నగర్‌లో పర్యటిస్తున్న శేరి సతీష్‌రెడ్డి తదితరులు

**కూకట్‌పల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** అంబేడ్కర్‌నగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం మూసాపేటలోని అంబేడ్కర్‌నగర్‌లో కాలనీవాసులతో కలిసి ఆయన పర్యటించారు. కాలనీలో కమ్యూనిటీహాల్ శిథిలావస్థలో ఉందని, సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, యువత కోసం జిమ్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మేకల మైకేల్, మహమ్మద్, జున్ను పాషా, రఘుపతిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్ పనుల పరిశీలన


రాధాకృష్ణ సొసైటీలోని వీధిలో యూజీడీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

**అల్లాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహ బేగం శనివారం పలు కాలనీలలో పర్యటించారు. మొదటగా ఆమె పర్వత్‌నగర్‌లో రూ.16 లక్షల వ్యయంతో జరుగుతున్న తాగునీటి పైప్‌లైను పనులను పరిశీలించారు. అనంతరం రాధాకృష్ణ సొసైటీలో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైను పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సబీహ బేగం మాట్లాడుతూ.. లో ప్రెషర్ కారణంగా పర్వత్‌నగర్‌లోని పలు వీధుల్లో నీటి కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. రాధాకృష్ణ సొసైటీ కన్యకాపరమేశ్వరి మంటపం సమీపంలోని వీధిలో డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరుకోవటంతో నూతనంగా లైను వేస్తున్నట్టు తెలిపారు. రెండు కాలనీల్లో చేపడుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదార్లకు కార్పొరేటర్ సబీహ బేగం సూచించారు. ఈ కార్యక్రమంలో పర్వత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబా జాహెద్ షరీఫ్, షేక్ సుభాన్, రాము, బ్రహ్మ, కొండల్, నర్సింహ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీ కొండా


గేటెడ్ కమ్యూనిటీ వాసులతో మాట్లాడుతున్న ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, రవికుమార్‌యాదవ్

**గచ్చిబౌలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నల్లగండ్ల అపర్ణ కమ్యూనిటీలోని అపర్ణజోన్, మంజీరా డైమండ్, అపర్ణ లైఫ్, అపర్ణ జీనీత్, అపర్ణసరోవర్ వాసులతో చిట్‌చాట్ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవి కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గేటెడ్ కమ్యూనిటీ వాసులు నియోజకవర్గంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, చెరువులు, రోడ్లు, డ్రైనేజీలు, పొల్యూషన్, సరైన విద్య, ఆరోగ్యం పట్ల కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని తన దృష్టికి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. నేటి సమాజంలో ఇతరుల సౌకర్యాల కోసం ఆలోచించడం అరుదుగా ఉంటుందని, వీరు సమాజ బాగుకోసం ఆలోచించి సూచనలు చేయడం అభినందనీయమన్నారు. సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పార్లమెంట్‌లో లేవనెత్తి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రాధాకృష్ణయాదవ్, వసంత్‌యాదవ్, శివాసింగ్, వరలక్ష్మి, వినీతసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన


కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, పోలీస్ అధికారులు, ఆటో డ్రైవర్లు

**రాయదుర్గం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** ఆటో డ్రైవర్లు నగర ట్రాఫిక్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు ఘననీయంగా తగ్గుతాయని మాదాపూర్ జోన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ హనుమంతరావు అన్నారు. రాయదుర్గంలో శనివారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నింబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల భద్రత మనందరి బాధ్యత అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఆటో డ్రవర్లు తప్పనిసరిగా పాటించటంతో పాటు మహిళల పట్ల బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పీవీఎల్‌తో వాలీబాల్‌కు ఆదరణ

- క్రీడాశాఖ మంత్రి శ్రీహరి


క్రీడాకారులతో మంత్రి శ్రీహరి

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్)తో దేశంలో వాలీబాల్ క్రీడకు ఆదరణ పెరగడంతో పాటుక్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తోందని క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న పీవీఎల్ పోటీల్లో హైదరాబాద్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా తిలకించేందుకు శాట్ చైర్మన్ కె.శివసేనారెడ్డితో కలిసి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నగరాల్లో జరగాల్సిన పీవీఎల్ పోటీలను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు అన్ని మ్యాచ్‌లను హైదరాబాద్‌లోనే నిర్వహించేలా చొరవ తీసుకొచ్చిన హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డిని శ్రీహరి అభినందించారు. ఇక హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు 10-15, 14-16, 15-17తో ఢిల్లీ తుఫాన్స్ చేతిలో పరాజయం పాలైంది. లీగ్‌లో హైదరాబాద్‌కు ఇది వరుసగా రెండో ఓటమి కాగా, ఢిల్లీకి తొలి విజయం. మరో మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కాలికట్ హీరోస్‌పై అహ్మదాబాద్ డిఫెండర్స్ గెలిచింది.


కల్యాణ్‌నగర్ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మందడి

## బీఆర్ఎస్‌ను గెలిపించండి

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఎర్రగడ్డ డివిజన్ కల్యాణ్‌నగర్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరిగణలోకి తీసుకొని కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



**బాలానగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ శోభనా బస్టాపు వద్ద సుమారు 60 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి చలనం లేకుండా పడి ఉన్నాడని స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘట స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి మృతుడి సమాచారం కోసం ఆరా తీస్తున్నారు. మృతుడి సమాచారం తెలిస్తే 9490617114, 8712663384 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు సూచించారు.



## బోరబండ స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం

**అల్లాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కల్గిన ట్రైన్ సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కలిగినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు కావడం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

**లింగంపల్లి వైపు..**

ఉదయం: 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12
మధ్యాహ్నం: 12:01&&
సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++
రాత్రి: 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++
అర్ధరాత్రి: 00:17

**ఫలక్‌నుమా వైపు (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలకపేట)..**

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36
రాత్రి: 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

**హైదరాబాద్ వైపు(వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్)..**

ఉదయం: 07:20, 08:15, 10:05
సాయంత్రం: 16:20++&&, 17:30, 19:10
రాత్రి: 20:13, 29:25
మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, రామకిష్టాపురం, అమ్ముగూడ, అల్వాల్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, గౌడవల్లి)..
ఉదయం: 10:26
సాయంత్రం: 18:46

**ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)..**

సాయంత్రం: 17:36

# పేరు ఘనం.. సమస్యలు అనేకం!

## క్రీడాకారులకు శ్రీరామ రక్షగా చందానగర్ పీజేఆర్ స్టేడియం

- ఎంతోమందిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన వైనం
- ప్రస్తుతం సమస్యలతో ఇబ్బందులు పడుతున్న క్రీడాకారులు, వాకర్స్
- ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు



పనిచేయని సీసీ కెమెరాలు



చందానగర్ పీజేఆర్ స్టేడియం

**చందానగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** చందానగర్ పీజేఆర్ స్టేడియం నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ రక్షగా నిలిచింది. ఈ స్టేడియంలో శిక్షణ పొందిన వందల మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు చక్కటి వేదికైంది. నిత్యం జనసందోహంతో కళకళలాడుతుంది. క్రీడాకారులు, వాకర్స్ ఉదయం, సాయంత్రం వేళల్లో 1400 మంది వరకు వస్తున్నారు. ఈ స్టేడియంలో 13 రకాల క్రీడలకు చక్కటి క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి. జీహెచ్ఎంసీలో ఉన్న అన్ని స్టేడియాల్లో చందానగర్ పీజేఆర్ స్టేడియం నుంచే ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం వస్తుంది. అయితే మరికొన్ని క్రీడా ప్రాంగణాల విస్తరణకు కావాల్సిన స్థలం, అవకాశాలు ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాపతినిధులు పట్టించుకోవడం లేదు. మరోవైపు అనేక సమస్యలతో క్రీడాకారులు ఆటలను కొనసాగిస్తున్నారు. సమస్యలు ప్రభావం చూపడంతో రాణించలేకపోతున్నామని పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పనిచేయని సీసీ కెమెరాలు..

స్టేడియంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో 2019లో 45 సీసీ కెమెరాలను కొనుగోలు చేసి స్టేడియంలోని వివిధ క్రీడా మైదానాల్లో ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాల వరకు బాగానే పనిచేశాయి. ఆ తర్వాత పనిచేయడం లేదు. కొన్ని కెమెరాలు కిందపడి ధ్వంసమయ్యాయి. మరికొన్నింటికి వైర్లు తెగిపడ్డాయి. కెమెరాలకు మరమ్మతులు చేయాలని అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు చెబుతున్నారు.

### దొంగల బెడద..

పీజేఆర్ స్టేడియంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. క్రీడాకారులు తమ వస్తువులను పక్కన పెట్టి ఆటలో నిమగ్నమైన సమయంలో దొంగలు అదను చూసి వాటిని కొట్టేస్తున్నారు. ఆట వస్తువులను సైతం దొంగిలిస్తున్నారు. ఇంటి నుంచి క్రీడాకారులు, వాకర్స్ సైకిళ్లపై స్టేడియం వరకు వస్తున్నారు. వాటిని క్రీడా ప్రాంగణాల ముందు నిలిపి ఆటల కోసం, వాకింగ్ కోసం వెళ్లిన అనంతరం దొంగలు దొంగిలిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదులు సైతం అందుతున్నాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని వాకర్స్ క్రీడాకారులు అంటున్నారు.

### ఎగుడుదిగుడుగా వాకింగ్ ట్రాక్..

స్టేడియంలో వాకింగ్ చేసుకునేందుకు కొంత వరకు వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు.క్రికెట్ పిచ్ నుంచి లాంగ్ టెన్నిస్ మైదానం వరకు వాకింగ్ ట్రాక్ లేదు. స్టేడియం ప్రహరీని ఆనుకుని చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ చేయడం లేదు. ఉన్న వాకింగ్ ట్రాక్ సైతం ఎగుడు దిగుడుగా ఉండడంతో అదుపుతప్పి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు.

### వేధిస్తున్న కోచ్‌లు, సెక్యూరిటీ గార్డుల కొరత..

స్టేడియంలో 13 రకాల క్రీడలు అందుబాటులో ఉన్నాయి. అయితే అందరూ తాత్కాలికంగా నియమించుకున్న కోచ్‌లే. వారికి తక్కువ పారితోషికం ఉండడంతో వారు కూడా సరిగా పనిచేయడం లేదని పలువురు అంటున్నారు. అన్ని క్రీడలకు శాశ్వత ప్రతిపాదికన కోచ్‌లను నియమించాలని క్రీడాకారులు కోరుతున్నారు. విలువైన క్రీడా సామగ్రిని కాపాడేందుకు సెక్యూరిటీ గార్డుల ఆవశ్యకత ఎంతో ఉంది. గతంలో 8 మంది రాత్రి, పగలు సెక్యూరిటీ ఉండేవారు. ప్రస్తుతం రాత్రి ఒకరు, పగలు ఇద్దరు మాత్రమే ఉన్నారు. దీంతో స్టేడియంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. మరోవైపు పారిశుధ్య సమస్య సైతం అధికంగానే ఉంది.

## నేడు పల్స్ పోలియో

**గచ్చిబౌలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి మండల పరిధిలో ఆదివారం పోలియో చుక్కల మందు కార్యక్రమం ప్రారంభమవుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ ఉమాదీపక తెలిపారు. మండల పరిధిలో చిన్నారులకు చుక్కల మందు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, నర్సింగ్ చదవుతున్న విద్యార్థులు 750 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. 13 రూట్లలో సిబ్బంది అవసరమైన వారికి చుక్కల మందు వేస్తారని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులకు వారి తల్లిదండ్రులు తప్పకుండా మందు వేయించాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాప్‌లు, లింగంపల్లి, హఫీజ్‌పేట రైల్వేస్టేషన్లు, మెట్రోస్టేషన్, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్తీ దవాఖానాలతో పాటు కాలనీలలో ప్రత్యేక సెంటర్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ అందజేయనున్నట్లు తెలిపారు.




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు, మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ తదితరులు

## 'మీడియా క్యాపిటల్' పుస్తకావిష్కరణ

**రాయదర్గం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పంతుకల శ్రీనివాస్ రచించిన మీడియా క్యాపిటల్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు, మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, రిటైర్డ్ ఐపీఎస్ ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పూర్ణచంద్రరావు హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ పుస్తకం ప్రస్తుత సమాజంలో మీడియా వైఖరిని, రాజకీయ పార్టీల విధానాల్ని అర్థం చేసుకోవడంకోసం ఉపయోగపడుతుందన్నారు. ఏ సమాజానికి మీడియా కొమ్ముకాస్తుంది, ఎవరి ప్రయోజనాల కోసం తోడ్పడుతుందో రచయిత వివరించారన్నారు. కార్యక్రమంలో ప్రొ. వినోద్ పావురాల, బీఎస్ఎఫ్ అధ్యక్షుడు అంజి ఎర్రోళ్ల, కన్వీనర్ జోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



హ్యాకథాన్‌లో పాల్గొన్న ప్రతినిధులు, విద్యార్థులు

## టీహబ్‌లో బైటెక్సల్ జాతీయ హ్యాకథాన్

**రాయదుర్గం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** గచ్చిబౌలిలోని టీహబ్‌లో బైటెక్సల్ జాతీయ హ్యాకథాన్ నిర్వహించారు. కిపో, వన్ కంపైలర్, వాహన బజార్‌ల భాగస్వామ్యంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెరుమాళ్ల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు, సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ రెవరెండ్ కెవికె రావు తదితరులు హాజరయ్యారు. మొదటి బహుమతి రూ.లక్ష గుంటూరుకు చెందిన మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల, రెండు, మూడు బహుమతులు పూణె ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్స్ టెక్నాలజీ రూ.50వేలు, పారుల్ విశ్వవిద్యాలయం రూ.25వేలు గెలుచుకున్నారు.



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న మంత్రి శ్రీహరి

## పీవీఎల్‌తో వాలీబాల్‌కు ఆదరణ

- క్రీడాశాఖ మంత్రి శ్రీహరి

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్)తో దేశంలో వాలీబాల్ క్రీడకు ఆదరణ పెరగడంతో పాటుక్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తోందని క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న పీవీఎల్ పోటీల్లో హైదరాబాద్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా తిలకించేందుకు శాట్ చైర్మన్ కె.శివసేనారెడ్డితో కలిసి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నగరాల్లో జరగాల్సిన పీవీఎల్ పోటీలను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు అన్ని మ్యాచ్‌లను హైదరాబాద్‌లోనే నిర్వహించేలా చొరవ తీసుకొచ్చిన హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డిని శ్రీహరి అభినందించారు. ఇక హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు 10-15, 14-16, 15-17తో ఢిల్లీ తుఫాన్స్ చేతిలో పరాజయం పాలైంది. లీగ్‌లో హైదరాబాద్‌కు ఇది వరుసగా రెండో ఓటమి కాగా, ఢిల్లీకి తొలి విజయం. మరో మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కాలికట్ హీరోస్‌పై అహ్మదాబాద్ డిఫెండర్స్ గెలిచింది.



దేవాలయ కమిటీ సభ్యులకు కూలర్ అందజేస్తున్న కొండ విజయ్‌కుమార్

## ఆలయానికి కూలర్ అందజేత

**చందానగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ అన్నారు. గంగారం హనుమాన్ దేవాలయం కమిటీ విజ్ఞప్తి మేరకు భక్తుల తాగునీటి కోసం వాటర్ కూలర్‌ను శనివారం ఆయన అందజేశారు. అంతకు ముందు ఫౌండేషన్ కార్యాలయం వద్ద వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## గౌతంజీకి శుభాకాంక్షలు

**గచ్చిబౌలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గౌతంజీ శనివారం నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణయాదవ్, ఎల్లేష్ ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీ కొండా



గేటెడ్ కమ్యూనిటీ వాసులతో మాట్లాడుతున్న ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, రవికుమార్‌యాదవ్

**గచ్చిబౌలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నల్లగండ్ల అపర్ణ కమ్యూనిటీలోని అపర్ణజోన్, మంజీరా డైమండ్, అపర్ణలైఫ్, అపర్ణ జినీత్, అపర్ణసరోవర్ వాసులతో చిట్‌చాట్ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గేటెడ్ కమ్యూనిటీ వాసులు నియోజకవర్గంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, చెరువులు, రోడ్లు, డ్రైనేజీలు, పొల్యూషన్, సరైన విద్య, ఆరోగ్యం పట్ల కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని తన దృష్టికి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. నేటి సమాజంలో ఇతరుల సౌకర్యాల కోసం ఆలోచించడం అరుదుగా ఉంటుందని, వీరు సమాజ బాగుకోసం ఆలోచించి సూచనలు చేయడం అభినందనీయమన్నారు. సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పార్లమెంట్‌లో లేవనెత్తి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రాధాకృష్ణయాదవ్, వసంత్‌యాదవ్, శివాసింగ్, వరలక్ష్మి, వినీత సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించిన భవన నిర్మాణాలపై చర్యలు

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు

**హైదర్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ రోడ్డు నుంచి నాగార్జున హోమ్స్ చౌరస్తా నిజాంపేట్ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డులో భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని ఆదిత్యనగర్ పరిసర కాలనీ వాసులు తెలిపారు. అయితే వెంకట ప్రణీత్ డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ మాత్రం వారికి 100 అడుగుల మాస్టర్‌ప్లాన్ అని చూపించి జి+37 ఫ్లోర్ల బహుళ అంతస్తుల నిర్మాణం కోసం అనుమతులు తీసుకున్నారని స్థానికులు శనివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆదిత్యనగర్ చుట్టుపక్కల కాలనీల వాసులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నామని, అప్పట్లో ప్రావిడెంట్ ఫండ్ నుంచి రుణాలు తీసుకొని ఇండ్లను నిర్మించుకున్నామని, అందరికి 60అడుగుల రోడ్డు అని చూపించి అనుమతులు ఇచ్చారన్నారు. అయితే వెంకట ప్రణీత్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మాత్రం వారికి 100అడుగుల మాస్టర్ ప్లాన్ చూపించి జి+37 బహుళ అంతస్తుల నిర్మాణం కోసం అనుమతులు తీసుకున్నారని ఆరోపించారు. దొడ్డిదారిన తెచ్చుకున్న పర్మిషన్‌ను వెంటనే రద్దుచేయాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. దొడ్డిదారిన అనుమతులు తెచ్చుకొని బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఆదిత్యనగర్, నాగార్జున హోమ్స్, చుట్టుపక్కల కాలనీల వాసుల వినతి మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, పోలీస్ అధికారులు, ఆటో డ్రైవర్లు

**రాయదుర్గం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** ఆటో డ్రైవర్లు నగర ట్రాఫిక్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు ఘనణీయంగా తగ్గుతాయని మాదాపూర్ జోన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ హనుమంతరావు అన్నారు. రాయదుర్గంలో శనివారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నింబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల భద్రత మనందరి బాధ్యత అన్నారు. ట్రాపిక్ నిబంధనలను ఆటో డ్రవర్లు తప్పనిసరిగా పాటించటంతో పాటు మహిళల పట్ల బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాలా విస్తరణ పనుల పరిశీలన

**మియాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** ఎస్ఎన్‌డీపీ ఫేజ్ 2లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79.58 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న నాలా విస్తరణ పనులతో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు అలుగు నుంచి గంగారం చెరువు వరకు నాలా విస్తరణ పనులు, బాక్స్ డ్రెయిన్, బెడ్, సైడ్ వాల్ పనులను శనివారం ఎస్ఎన్‌డీపీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సీనియర్ నాయకుడు రఘునాథరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో ఎన్నో ఏళ్ల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాలాల విస్తరణ పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ధీరజ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం అందజేత

**గచ్చిబౌలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** అరవీటికోట గ్రామంలో హనుమాన్, వినాయక నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో ఏపీ విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ చాంద్‌పాషా రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చాంద్‌పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గచ్చిబౌలి అత్రిమాల్‌లోని షాపును సీజ్ చేస్తున్న అధికారులు

## పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

**గచ్చిబౌలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సుల వసూళ్లలో భాగంగా శుక్ర, శనివారం సుమారు రూ.30 లక్షలు వసూలు చేసినట్లు సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ అధికారి సందీప్‌రెడ్డి తెలిపారు. శనివారం గచ్చిబౌలి, కొండాపూర్‌లలో అధికారులు పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఆస్తిపన్ను బకాయిలు, ట్రేడ్ లైసెన్సులు రెన్యూవల్ చేసినట్లు, కొత్త వారికి లైసెన్సులు జారీ చేసినట్లు చెప్పారు ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు విజయ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, రాజేష్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని పలు షాపులను అధికారులు సీజ్ చేశారు.



కుత్బుల్లాపూర్ చౌరస్తాలో పని చేస్తున్న సిగ్నల్స్

## ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నళ్లు సరిగా పని చేయక వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సిగ్నల్స్ పని చేయక వాహనదారులు పడుతున్న ఇబ్బందులను ఈనెల 4వ తేదీన ఆంధ్ర జ్యోతి 'ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయక అవస్థలు' అనే శీర్షికన వార్తా కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన అధికారులు శనివారం సిగ్నల్స్‌కు మరమ్మతులు చేయించడంతో వాహనదారులు సిగ్నళ్లను సమయానికి దాటుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన 'ఆంధ్రజ్యోతి'కి వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



ఎలీఫ్ చౌరస్తా వద్ద గుంతల రోడ్డుకు ప్యాచ్‌వర్క్ చేయిస్తున్న మున్సిపల్ అధికారులు

## ప్రగతినగర్ ప్రధాన రోడ్డుకు మరమ్మతులు

నిజాంపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని రోడ్డు దుస్థితిపై 'గుంతలమయంగా ప్రగతినగర్ ప్రధాన రోడ్డు' శీర్షికన ఈ నెల 8న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించారు. కమిషనర్ సాబేరు అలీ ఆదేశాల మేరకు ఏఈ ప్రవీణ్ రోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ప్రమాదకరంగా ఉన్న ఎలీఫ్ చౌరస్తాతో పాటు ప్రధాన కమాన్ వద్ద ఏర్పడిన లోతైన గుంతలను జేసీబీతో చదును చేయించారు. అర్ధరాత్రి వరకు సిబ్బంది పని చేసి రోడ్డు మరమ్మతులు పూర్తి చేశారు. కాగా, ప్రగతినగర్ రోడ్డు దుస్థితిని వెలుగులోకి తెచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్ర జ్యోతికి 6వ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ఉప్పు జస్వంత్ ధన్యవాదాలు తెలిపారు.



నవోదయనగర్‌లో రోడ్డుపై ఉన్న చెత్తకుప్ప

## రోడ్డుపై చెత్త కుప్పతో ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని నవోదయనగర్ ప్రధాన రోడ్డు ఎదురుగా గల కూరగాయల దుకాణం వద్ద కొన్ని రోజులుగా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. రోడ్డుకు అడ్డుగా ఉండటంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా చెత్త వల్ల భరింపలేని దుర్వాసన వస్తోందని, వెంటనే తొలగించాలని స్థానికులు పారిశుధ్య విభాగం అధికారులను కోరుతున్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

సమాజ సేవ సంతృప్తి నిస్తుందని ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో కుటుంబ, ట్రస్ట్ సభ్యులతో కలిసి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట ప్రీతమ్‌రెడ్డి, చైతన్య పున్నారెడ్డి పాల్గొన్నారు.

- గాజులరామారం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి)



లబ్ధిదారు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కిషోర్‌రెడ్డి

## ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ సంజీవని

దుండిగల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న వారికి సంజీవని లాంటిదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్‌కు చెందిన మైనార్టీ యువతికి మెదడులో రక్తం గడ్డకట్టింది. ఆమెకు వైద్యం చేయించేందుకు డబ్బులు లేక తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కిషోర్‌రెడ్డి బాధిత యువతి కుటుంబసభ్యులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. ఆమెకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో అందుకు సంబంధించిన ఎల్ఓసీ పత్రాలను శనివారం లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని ఆ మహిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

## మెనోపాజ్‌పై అవగాహన అవసరం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మెనోపాజ్‌పై మహిళలకు అవగాహన శిబిరం నిర్వహించడం అభినందనీయమని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. ఈ మేరకు రాందేవ్ రావు హాస్పిటల్‌లో శనివారం బెనిఫిట్స్ సంస్థ సీఎస్ఆర్ కింద నిర్వహించిన మెనోపాజ్ అవగాహన శిబిరం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. మెనోపాజ్ దశలో మహిళల్లో కలిగే శారీరక, మానసిక మార్పుల గురించి వైద్యులు అవగాహన కల్పించడం మంచిదన్నారు. ఈ సమయంలో ఎదురయ్యే మార్పులను అవగతం చేసుకుంటూ అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. వైద్య శిబిరంలో గైనకాలజీ, మమోగ్రామ్ పరీక్షలు చేశారు. జీవన శైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈవో డా.యోబు, డైరెక్టర్ కరుణాకర్, డా.ఛాయ తదితరులు పాల్గొన్నారు.



మెనోపాజ్ వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

# దీపాల విక్రయాల షురూ!

దీపావళి కోసం అందుబాటులో పలు డిజైన్లు



ఆకట్టుకుంటున్న లాంతరు వంటి దీపాలు



కుత్బుల్లాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మార్కెట్లకు దీపావళి కళ అప్పుడే వచ్చేసింది. మరో పది రోజుల్లో పండుగ ఉండటంతో మార్కెట్‌లో రకరకాల ప్రమిదలు, దీపాలు అందుబాటులోకి వచ్చాయి. ఆకర్షణీయమైన డిజైన్లలో మట్టి ప్రమిదలతో పాటు దీపాలను విక్రయిస్తుండటంతో ఒక పని అయిపోతుందనే ఉద్దేశంతో ఇప్పటి నుంచే మహిళలు వాటిని కొనుగోలు చేస్తున్నారు. అయితే వీటి ధరలు మాత్రం ఎక్కువగా ఉన్నట్లు పలువురు చెప్తున్నారు. 12 ప్రమిదలు రూ.50 నుంచి రూ.70 లు, లాంతరు రకం దీపాలు ఒకటి రూ.150, డిజైనింగ్ దీపాలు రూ.200లకు విక్రయిస్తున్నారు. రకరకాల డిజైన్లలో ఉన్న దీపాలను దీపావళి రోజున ఇళ్ల ముందు అలంకరించేందుకు మహిళలు ఆసక్తి చూపుతున్నారని విక్రేతలు చెప్తున్నారు.



కొనుగోలు చేస్తున్న మహిళ

# ఈ చౌరస్తా దాటాలంటే యాతనే!

- సిగ్నల్స్ లేవు, పోలీసులుండరు
- ఇష్టారాజ్యంగా దూసుకుపోతున్న వాహనదారులు
- నిత్యం ట్రాఫిక్ జామ్
- జగద్గిరిగుట్ట పైప్‌లైన్ రోడ్డు చౌరస్తాలో పరిస్థితి ఇదీ



సిగ్నల్ లేకపోవడంతో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు

షాపూర్‌నగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ నుంచి గాజులరామారం వెళ్లే ప్రధాన రహదారిలో జగద్గిరిగుట్ట పైప్‌లైన్ రోడ్డు చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. కొందరు వాహనదారులు అడ్డదిడ్డంగా, అతివేగంగా ముందుకు దూసుకుపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. దీంతో ఈ చౌరస్తా దాటాలంటేనే వాహనదారులకు నరకప్రాయంగా మారుతోందని

● ఎప్పటి నుంచో ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉన్నా.. ఆదిశగా ట్రాఫిక్ అధికారుల చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పైప్‌లైన్ రోడ్డులో వచ్చే వాహనాలు డైరెక్ట్‌గా రోడ్డు దాటడంతో ఇరువైపులా వచ్చే వాహనాలు నిలిచిపోతున్నాయి.

### ట్రాఫిక్ పోలీస్‌ను నియమించాలి..

ఈ చౌరాస్తాలో నిత్యం ఒక ట్రాఫిక్ పోలీస్‌ను నియమించాలని, లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ చౌరాస్తాకు అతి చేరువలోనే షాపూర్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉండగా, కేవలం కిలో మీటర్ దూరంలోనే ఉన్న ఈ చౌరస్తాలో ట్రాఫిక్‌ను నియంత్రించడం కష్టతరంగా మారింది. ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసు ఉంటున్నా రోజంతా సమస్య తలెత్తడంతో ఇక్కడ తప్పని సరిగా ఒక పోలీస్‌ను నియమించాల్సిన అవసరం ఉందని జనం అంటున్నారు.



పైప్‌లైన్ రోడ్డు చౌరస్తా వద్ద నిలిచిపోయిన వాహనాలు

### ట్రాఫిక్‌ను మళ్లించడమే ఉత్తమం

పైప్‌లైను రోడ్డులో వచ్చే వాహనాలు నేరుగా రోడ్డు దాటకుండా ముందున్న వాటర్‌ట్యాంక్ వద్ద నుంచి తిరిగి వచ్చేలా ట్రాఫిక్‌ను మళ్లించేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే ఇక్కడ ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి సమస్య పరిష్కారమవుతుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసు అధికారులు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



షాపూర్‌నగర్ చౌరస్తా నుంచి గాజులరామారం వెళ్లే రోడ్డులో నిలిచిన వాహనాలు

### భజనలు, హరికథలపై అవగాహన కల్పించాలి

కూకట్‌పల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): భజన సప్తహా కార్యక్రమంతో ప్రజల్లో ఆధ్యాత్మికత పెరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మూసాపేటలోని పాండురంగ విఠలస్వామిని వారు దర్శించుకున్నారు. పాండురంగ భజన మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భజన సప్తహా కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ భజన మండలి సంస్థల ప్రతినిధులు, హరిదాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాట్లాడుతూ.. ప్రజలలో భక్తి భావం పెంపొందించే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని భజనమండలి నిర్వహకులను అభినందించారు. భావితరాలకు భజనలు, హరికథలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వాటికోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి నిర్వాహకులు సూర్యనారాయణ, కాశీనాథ సూర్యకర్, కేబుల్ శ్రీనివాస్, సప్పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రణాళిక లేని రోడ్ల నిర్మాణంతో ఇబ్బందులు

నిజాంపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రణాళిక లేకుండా రోడ్లు నిర్మించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడతారని బాచుపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు అన్నారు. బాచుపల్లి 18వ డివిజన్ నందనవనం కాలనీలో అధికారులు ప్రణాళిక లేకుండా నిర్మించిన రోడ్లను డివిజన్ ఇన్‌చార్జి కృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. రోడ్లను ఎత్తుకు పెంచి వేయడం వల్ల భవిష్యత్‌లో నందనవనం కాలనీ, ఎస్‌జేబీ హిల్స్, దేవీ హిల్స్‌లకు వర్షపు నీరు వచ్చి చేరుతుందని ఆయన అన్నారు. అధికారులు రోడ్లను సరి చేసి, ఎవరికీ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఫోన్ చేసి చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, సతీష్, సంతోష్, ఉదయ్ కిరణ్, అంజిరెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



నందనవనం కాలనీలో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

# మరమ్మతులకు నోచుకోని బోరు మోటార్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పార్కులోని బోరు మోటార్ పంపు తుప్పు పట్టి పడిపోవడానికి సిద్ధంగా ఉంది. జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్ర సమీపంలోని వేంకటేశ్వర కాలనీలోని మీ సేవ కేంద్రం సమీపంలోని పార్కులో లక్షల రూపాయలు పెట్టి అధికారులు బోరు వేయించి , మోటార్‌ను బిగించారు. బోరు మోటార్ అధికారులు పట్టించుకోక పోవడంతోనే తుప్పు పట్టి పడిపోవడానికి సిద్ధంగా ఉందని కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాకర్స్ ఆరోపిస్తున్నారు. డీసీకి ఫిర్యాదు చేసి 20 రోజుల వుతున్నా. ఇటువైపు కన్నెత్తి చూడలేదని వారు వాపోతున్నారు. ఉన్నతాధికారులే ఇలా ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే కింది స్థాయి సిబ్బంది పనులేమి చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. తుప్పుపట్టి పోయిన బోరు మోటార్ కింద పడిపోతే లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఆ బోరు మోటార్‌ను బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు.



తుప్పు పట్టిన బోరు మోటార్

# 'హెచ్‌ఎంటీ' ఖాళీ స్థలంలో వరద నీటి నిల్వలు

- అందులో మాంసం వ్యర్థాలను పడేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు
- కుళ్లిపోయి దుర్వాసన
- విజృంభిస్తున్న దోమలు
- అవస్థలు పడుతున్న స్థానికులు



వరద నీటి నిల్వల్లో కుళ్లిపోయిన వ్యర్థాలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలో ఉన్న హెచ్‌ఎంటీ ఖాళీ స్థలంలో నిల్వ ఉన్న వర్షం నీటితో స్థానికులు, ముఖ్యంగా భగత్‌సింగ్‌నగర్, చింతల్ కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఖాళీ స్థలంలో గుంతలుండటం, చింతల్ కాలనీ వద్ద ప్రహరీ ఉండటంతో వర్షం వచ్చినప్పుడు భారీగా నీరు నిలిచిపోతోంది. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్రహరీపై నుంచి చెత్త, మాంసం, ఇతర వ్యర్థాలను ఆ నీటిలో పడేస్తున్నారు. రోజుల తరబడి నీరు భూమిలోకి ఇంకకపోవడంతో అందులోని వ్యర్థాలు కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు చెప్తున్నారు. అంతేకాకుండా మురుగులో దోమలు వృద్ధి చెంది పగలు, రాత్రి తేడా అనే లేకుండా తమ ఇళ్లపై దండయాత్ర చేస్తుండటంతో అనారోగ్యం పాలవుతున్నామంటున్నారు. వరద నీరు నిలిచిపోకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతమున్న నీటిని వెంటనే తొలగించాలని పలువురు కోరుతున్నారు.



విద్యుత్ సిబ్బందితో పనులు చేయిస్తున్న అధికారులు

## దూలపల్లిలో విద్యుత్ అధికారుల బస్తీ బాట

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులు కొంపల్లి మున్సిపల్‌లో శనివారం బస్తీబాట నిర్వహించారు. దూలపల్లి గ్రామం, ప్రధాన రహదారి, పారిశ్రామికవాడలో సీఈ కామేష్, ఎస్సీ రవికుమార్, డీఈ జాన్ పోతరాజులు సిబ్బందితో కలిసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో లో ఓల్టేజీ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల మెయింటెన్స్ కేబుల్ లైన్ మార్చడం, విద్యుత్ స్తంభాలకు తాకుతున్న చెట్లకొమ్మలు, తీగల తొలగింపు వంటి పనులను శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చేపట్టి సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, సిబ్బంది , స్థానికులు పాల్గొన్నారు.



ఓటు చోరీ సంతక ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి

## ఓటు హక్కు వజ్రాయుధం

గాజులరామారం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది బలమైన ఆయుధం అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి అన్నారు. ఏఐసీసీ ఆదేశల మేరకు ఓటు చోరి సంతకాల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ డివిజన్ గాజులరామారం బాలాజీ లే-అవుట్‌లో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సంతక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఓట్లు చోరి కాకుండా ప్రతీ ఒక్కరూ వారికి సంబంధించిన ఓటరు జాబితా, ఛాయచిత్రాలను జాబితా పరిశీలించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చిరెడ్డి, శ్రీనివాస్, అంజి, ఉషారాణి, సుజాత పాల్గొన్నారు.



హాస్టల్ వద్ద ఆందోళన చేస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

## మల్లారెడ్డి విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలి

● యూఎస్ఎఫ్ఐ

షాపూర్‌నగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మల్లారెడ్డి విద్యా సంస్థలపై సమగ్ర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలని మేడ్చల్ యూఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ బాలుర హాస్టల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మల్లారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. బాయ్స్ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న ఇంజనీరింగ్ విద్యార్థి వినయ్ దుర్గా కుటుంబానికి మల్లారెడ్డి విద్యా సంస్థల యాజమాన్యం రూ.50 లక్షలు నష్టపరిహారంతో పాటు మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించి సమగ్ర విచారణ జరిపించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్యాగరి వెంకటేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు ఖుషి, నవదీప్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.



సీఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం కోకో-కోలా రోడ్డు నుంచి బాచుపల్లి రోడ్డు వరకు ఫుట్‌ఫాత్‌లపై ఆక్రమణలను తొలగించిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు.

-నిజాంపేట,అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి)

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

బాలానగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ శోభనా బస్టాపు వద్ద సుమారు 60 ఏళ్ల వయస్సు గల వ్యక్తి చలనం లేకుండా పడి ఉన్నాడని స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి మృతుడి సమాచారం కోసం ఆరా తీస్తున్నారు. మృతుడి వివరాలు తెలిస్తే 94906 17114 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనా సీఐ నర్సింహరాజు సూచించారు.

## PUBLIC NOTICE

This is to inform the general public that my clients, SATYANARAYANA THADDEPALLI S/o. TADEPALLI RATHAIAH and VALLURU MALAVIKA W/o. SATYANARAYANA THADDEPALLI have purchased from law-ful owners Ghatam Murali Chaitanya, S/o Late. Venkateswarlu Ghatam having purchased the same from: Sri.P.Ramesh Kumar S/o P.Satyanarayana, Authorized Officer, Sold on Behalf of the State Bank of India, the Flat Bearing No.403, with a plinth area of 1180.0 Sq.Feet, in the building complex 'SAI VENKATADRI TOWERS', on Plot bearing Nos. 4,5,7,9 & 10, in SURVEY NOS. 279 & 280, situated at NIZAMPET VILLAGE, Bachupally Mandal, Medchal Malkajgiri District, Telangana State.,

If any individual or entity having any claim or interest in the afore-mentioned property, or any objections regarding the transaction, are hereby requested to approach the undersigned with all original documents within one week from this date. Subsequent to this period, no cliams or objections will be entertained, and my clients shall proceed to conclude the negotiations accordingly.

**UNNAM VENKAT,** Advocate
#402, Srinivasa Nilayam,
Balaji Nagar, Road No.4, Nizampet
Hyderabad-500090, Tel: 8074014002